Rni Title Code No. TELTEL02115

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

సంపుటి : 1 | సంచిక : 182 | మేడ్చల్ మల్కాజ్‌గిరి | 23 జూలై 2023 | ఆదివారం | పేజీలు : 4

## మద్యం దుకాణాల్లో డిజిటల్ బోర్డులు

చెన్నై : రాష్ట్రంలో 200 టాస్మాక్ మద్యం దుకాణాల ఆధునీకరణ జరగనుంది. మద్యం రకాల ధరల జాబితా డిజిటల్ బోర్డులో ప్రదర్శించనున్నారు. రాష్ట్రంలో 4238 టాస్మాక్ మద్యం దుకాణాలుండగా, వాటిలో విదేశీ మద్యం విక్రయించేందుకు 238 ఎలైట్ షాపులున్నాయి. ఎలైట్ దుకాణాల్లో మద్యం ధర పెరిగిన విషయం తెలిసిందే. టాస్మాక్ దుకాణాల్లోనూ త్వరలో ధరలు పెరగనున్నట్లు తెలిసింది. నిర్వహణ సౌకర్యార్థం టాస్మాక్‌ను ఐదు మండలాలు, 38 జిల్లాలుగా విభజించారు. ఇందులో జిల్లాకు ఐదు దుకాణాల వంతున తొలి విడతలో 200 మద్యం దుకాణాలను ఆధునికీకరించనున్నారు. మద్యం ప్రియులను ఆకర్షించేలా విద్యుత్ దీపాలు, ధరల వివరాలు తెలుసుకునేలా డిజిటల్ బోర్డు వంటి సదుపాయాలు కల్పించనున్నారు.

# తెలుగు రాష్ట్రాలకు హై అలర్ట్




## అటాక్ చేయడానికి మరో కొత్త అల్పపీడనం రెడీ

హైదరాబాద్ : ఇప్పటికే తెలుగు రాష్ట్రాలను వర్షాలు ముంచెత్తుతున్నాయి. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ క్రమంలోనే భారత వాతావరణ విభాగం మరో పిడుగులాంటి వార్తను అందించింది. తెలుగు రాష్ట్రాలకు హై అలెర్ట్ ప్రకటించింది. నేడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు జిల్లాలకు ఐఎండీ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. ఈ నెల 24న మరో అల్ప పీడనం పొంచి ఉందని తెలిపింది. రాబోయే ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్‌లలో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. తెలుగు రాష్ట్రాల్లో నాలుగు రోజుల నుంచి కుండపోత వర్షం కురుస్తోంది. పలు గ్రామాల్లో లో లెవల్ వంతెనలపై వరదనీరు పొంగి పోర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. నదులన్నీ ఉప్పొంగుతున్నాయి. ముఖ్యంగా ప్రాజెక్టుల్లోకి ఎగువ నుంచి పెద్దమొత్తంలో వరద పొటెత్తుతున్న కారణంగా ఆ ప్రాజెక్టుల పరిస్థితి టెన్షన్‌గా మారుతోంది. అయితే గోదావరి నది మాత్రం కాస్త తగ్గుముఖం పట్టింది. ఇంతలోనే మళ్లీ వర్ష సూచన. కాగా.. ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు కారణం క్యుములోనింబస్ మేఘాలు. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో పాటు చాలా ఫాస్ట్‌గా కదులుతూ ఉంటాయి. వీటి వల్ల ఇంకో ఇబ్బంది ఏంటంటే.. ఉరుములు, మెరుపులు ఎక్కువగా వస్తూ ఉంటాయి. పిడుగు పాటుకు అవకాశం ఎక్కువ. దీంతో అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.

**డేంజర్ బెల్స్ మోగిస్తున్న హుస్సేన్‌సాగర్.. తెలంగాణ ప్రాజెక్టులకు సైతం పోటెత్తుతున్న వరద** : గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రాష్ట్రంలోని అనేక ప్రాజెక్టుల్లో పెద్ద ఎత్తున వరద నీరు చేరుతోంది. భారీ వరదతో ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి. ఇన్‌ఫ్లో అధికంగా వస్తుండటంతో ఆయా ప్రాజెక్టుల గేట్లను అధికారులు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు హైదరాబాద్‌లోని జంట జలాశయాలకు వరద పోటు అధికంగా ఉంది. హుస్సేన్‌సాగర్ డేంజర్ బెల్స్ మోగిస్తోంది. తీవ్రస్థాయిలో హుస్సేన్‌సాగర్‌కు వరద తీవ్రస్థాయిలో పోటెత్తుతోంది. ఎడతెరిపిలేని వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి హుస్సేన్‌సాగర్‌కు వరద పోటెత్తుతోంది. బంజారా, పికెట్, కూకట్‌పల్లి నాళాల నుంచి హుస్సేన్‌సాగర్‌లోకి 40 వేల క్యూసెక్కుల వరద వచ్చిచేరుతోంది. హుస్సెనసాగర్‌లో నీటి మట్టం ఫుల్‌ట్యాంక్ లెవెల్ దాటింది. హుస్సేన్‌సాగర్ ప్రస్తుత నీటి మట్టం 513.62 మీటర్లుగా ఉంది. అలాగే హుస్సేన్‌సాగర్ ఫుల్‌ట్యాంక్ లెవెల్ 513.41 మీటర్లుగా ఉంది. తూముల ద్వారా హుస్సేన్‌సాగర్ నుంచి 5800 క్యూసెక్కుల నీటిని మూసిలోకి అధికారులు విడుదల చేస్తున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను జీహెచ్‌ఎంసీ అప్రమత్తం చేసింది. అలాగూ ఉస్మాన్‌సాగర్‌కు కూడా వరద తాకిడి అధికంగా ఉంది. ఉస్మాన్‌సాగర్ ఇన్ ఫ్లో 800 క్యూసెక్కులుగా నమోదు అయ్యింది. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి మట్టం 1785.65 అడుగులకు చేరింది.

మరోవైపు తెలంగాణలోని పలు జిల్లాలో ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఈనెల 24న మరో అల్ప పీడనం ఏర్పడనుందని.. రాబోయే ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి మెదక్‌లలో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఐఎండీ ప్రకటించింది.

# సునీల్ పోక..సెంథిల్ రాక..కారణం రేవంత్?





హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి కొత్త వ్యూహకర్త రాబోతున్నారని.. కర్ణాటకలో సక్సెస్ అయిన సునీల్ కానుగోలు ను తప్పుకుంటున్నారని కథనాలొస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మాజీ ఐఏఎస్ అధికారి ఒకరిని తెలంగాణ కాంగ్రెస్ వ్యూహకర్తగా తీసుకువస్తున్నారని తెలుస్తుంది. అయితే దీనికంతటికీ రేవంత్ రెడ్డే కారణం అని అంటున్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కానుగోలు ఆ బాధ్యతల నుంచి తప్పుకోవడానికి.. ఆ స్థానంలో మరొకరు రావడానికి కారణం ఆ రాష్ట్ర పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అని తెలుస్తుంది. దీనికి కారణం వీరిద్దరి మధ్య సఖ్యతా లోపమని కొందరంటుంటే.. రేవంత్ వ్యవహార శైలి నచ్చకే సునీల్ కర్ణాటకకు వెళ్లిపోయారని మరికొందమంది అంటున్నారని తెలుస్తుంది. అవును... తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి, రాజకీయ వ్యూహకర్త సునీల్ కానుగోలుకు మధ్య విభేదాలు వచ్చినట్లు తెలుస్తోంది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయంలో సునీల్ కానుగోలు కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఫలితంగా... ఆయనను సీఎం సలహాదారుడిగా సిద్ధరామయ్య నియమించుకున్నారు. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు కూడా ఆయనను వ్యూహకర్తగా నియమించాలని పార్టీ భావించింది. ఇందులో భాగంగా... మొదట్లో రేవంత్ రెడ్డి.. సునీల్ కానుగోలుపై సానుకూల అభిప్రాయమే కలిగి ఉన్నాడని అంటున్నారు. అయితే అనంతరకాలంలో అనుకున్న స్థాయిలో సునీల్ ఫెర్ఫార్మెన్స్ లేదని రేవంత్ అసంతృప్తిగా ఉన్నారని తెలుస్తుంది. ఇదే సమయంలో రేవంత్ వ్యవహార శైలి.. సొంత పెత్తనం.. వ్యక్తిగత అభిప్రాయాలను బహిరంగ వేదికలపై బయటపెట్టడం.. హైకమాండ్ కి పంపే నివేధికల్లో తన అభ్యర్థులపై సానుకూల రిపోర్ట్స్ ఇవ్వని అడుతున్నారని సునీల్ సైతం ఇబ్బందిగా ఫీలయ్యారన్ని అంటున్నారు. ఉదాహరణకు... అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్, సీఎం అభ్యర్థిని ప్రకటించడం వంటి పనులు చేసిన సంగతి తెలిసిందే. దీంతో కోమటిరెడ్డి వెంకట రెడ్డి, భట్టి విక్రమార్క వంటి సీనియర్లు బహిరంగంగానే రేవంత్ వైఖరిని ఖండించారు. ఈ విషయంలో రేవంత్ అలా వ్యాఖ్యానించడం కూడా సునీల్ కు నచ్చలేదని అంటున్నారు. మరోపక్క ఉచిత విద్యుత్ సమస్యకు సంబంధించి సునీల్ కానుగోలు నష్ట నియంత్రణను సమర్థవంతంగా నిర్వహించలేదని ఆరోపిస్తున్నారంట. దీంతో కలత చెందారో ఏమో కానీ... తెలంగాణ కాంగ్రెస్ లో ఎవరికీ సమాచారం ఇవ్వకుండానే సునీల్ బెంగుళూరు వెళ్లిపోయాడని.. ఫోన్ లో కూడా టి.కాంగ్రెస్ నేతలకు అందుబాటులో లేరని అంటున్నారు. దీంతో ఈ పరిస్థితిని గమనించిన అధిష్టాణం ప్రత్యామ్నాయం దిశగా ఆలోచించిందని అంటున్నారు. ఇందులో భాగంగా... మాజీ ఐఏఎస్ అధికారి శశికాంత్ సెంథిల్ ను తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్తగా ఎంపికచేసిందట. ఈయన ప్రస్తుతం తమిళనాడులో ఎన్నికల వ్యూహకర్తగా పనిచేస్తున్నారని తెలుస్తుంది. ఈయనకు సంబంధించిన ఫైనల్ నిర్ణయంపై ఈ వారం చివరిలో లేదా వచ్చే ప్రారంభంలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. మరి ఈ మార్పు సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందనేది వేచి చూడాలి.



## భద్రాచలం వద్ద తగ్గిన గోదావరి ఉధృతి.. 39.5 అడుగులకు చేరిన వరద గోదారి

భద్రాచలం: వరద గోదావరి శాంతించింది. ఎగువన వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గోదారమ్మ నెమ్మదించింది. భద్రాచలం వద్ద శుక్రవారం రాత్రి 10 గంటలకు 40.6 అడుగులుగా ఉన్న గోదావరి నీటిమట్టం శనివారం ఉదయం 39.5 అడుగులకు తగ్గింది. గురువారం మధ్యాహ్నం ప్రవాహం 43 అడుగులకు చేరుకున్న విషయం తెలిసిందే. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. రాత్రి 8 గంటలకు 41.10 అడుగులకు ప్రవాహం చేరుకున్నది. అప్రమత్తమైన అధికారులు భద్రాచలం నియోజక వర్గవ్యాప్తంగా 110 ముంపు గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాల ప్రజలను 70 పునరాస కేంద్రాలకు తరలించారు. భద్రాచలం పట్టణంలోని సీతారా మచంద్రస్వామి ఆలయ పరిసరాల్లో నిలిచిన వరద నీటిని సీతారామ ప్రాజెక్టు పనులకు వినియోగించిన బాహుబలి విద్యుత్ మోటార్ల ద్వారా మళ్లించారు. మంత్రి అజయ్‌కుమార్, భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ప్రత్యేకాధికారులు అనుదీప్, గౌతమ్ పోట్రు, కృష్ణ ఆదిత్య పట్టణంలో పర్యటించారు. ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలను పర్యవేక్షించారు. పునరావాస కేంద్రాలకు వెళ్లి బాధితులతో మాట్లాడారు. కేంద్రాల్లో అన్ని వసతులు ఉంటాయని, ప్రజలెవరూ అధైర్యపడొద్దని భరోసానిచ్చారు.




# 'ఆరోగ్య మహిళ'కు... విశేష స్పందన

## 20 మంగళవారాల్లో 1.85 లక్షల మందికి స్క్రీనింగ్

హైదరాబాద్ : మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రారంభించిన ఆరోగ్య మహిళ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన లభిస్తున్నది. ప్రాథమిక దశలోనే లక్షణాల ఆధారంగా వ్యాధులు గుర్తించి, అవసరమైన వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతున్నది. గడిచిన 20 మంగళవారాల్లో మొత్తం 1,85,492 మంది మహిళలు స్క్రీనింగ్ పూర్తి చేసుకొని సమగ్ర ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేయడం జరిగింది. వారానికి సగటు ఓపీ 65 నమోదు కాగా, క్లినిక్స్‌కు వచ్చిన 25 శాతం మంది మహిళలకు అవసరమైన రోగనిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. ఈ ఏడాది మార్చి 8న ప్రపంచ మహిళల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. తొలుత 24 జిల్లాల్లో 100 ఆరోగ్య మహిళ క్లినిక్స్ ప్రారంభించగా, జూన్ 14 నుంచి మిగతా 9 జిల్లాల్లోని 172 కేంద్రాల్లో ప్రారంభమైంది. మొత్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 272 ఆరోగ్య మహిళ క్లినిక్స్ సేవలందిస్తున్నాయి. ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన ఈ క్లినిక్స్ లో పూర్తిగా మహిళా వైద్యులు,మహిళాసిబ్బంది ఉండి సేవలు అందిస్తారు. 8 రకాల వైద్య పరీక్షలను అందించడం జరుగుతున్నది. వైద్య పరీక్షలు చేసి రోగనిర్ధారణ చేయడం, వైద్యం అందించడంతో పాటు, ఉన్నత స్థాయి వైద్యం అవసరం ఉన్నవారిని, సమీపంలోని రిఫెరల్ సెంటర్ అయిన పెద్దాసుపత్రికి తీసుకువెళ్ళి వైద్యం సేవలు అందేలా చూస్తున్నారు. మమ్మోగ్రాం, అల్ట్రాసౌండ్, కొలనోస్కోపీ, క్రియోథెరపీ, పాప్ స్మియర్, బయాప్సీ వంటి పరీక్షలు అవసరమైన వారికి చేస్తున్నారు.

**క్యాన్సర్ స్క్రీనింగ్..** ఓరల్ క్యాన్సర్ విషయంలో 1,42,868 మందిని పరీక్షంచగా, 859 మందికి సస్పెక్ట్ చేయడం జరిగింది. పరీక్షల అనంతరం ఐదుగురికి (0.6శాతం) నిర్ధారణ చేయడం జరిగింది. బ్రెస్ట్ కేన్సర్ విషయంలో 1,41,226 మందిని పరీక్షంచగా, 1,313 మందిలో లక్షణాలు గుర్తించడం జరిగింది. రోగనిర్ధారణ పరీక్షలు చేయగా 26 మందికి అంటే 2శాతం మందికి ఉన్నట్లు వెల్లడైంది. సర్వైకల్ క్యాన్సర్ విషయంలో 33,579 మందిని పరీక్షంచగా, 1340 మందిలో లక్షణాలు గుర్తించడం జరిగింది. పరీక్షల అనంతరం 26 మందికి అంటే 1.9 శాతం మందికి పాజిటివ్ రావడం జరిగింది. క్యాన్సర్ పాజిటివ్ నిర్ధారణ అయిన మహిళలకు అత్యున్నత వైద్యం అందించేందుకు ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రికి రిఫర్ చేయడం జరిగింది.

**మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం : మంత్రి హరీశ్ రావు –** మహిళల సమగ్ర ఆరోగ్య సంరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య మహిళ క్లినిక్స్ ప్రారంభించింది అని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి, తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల దీర్ఘకాలిక సమస్య బారిన పడుతుంటారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా ఒకరోజు కేటాయించి వైద్య సేవలు అందిస్తున్నాం. ఆరోగ్య సమస్య ఉన్నప్పటికీ, కుటుంబ సభ్యులకు చెప్పుకోవడం ఇష్టం లేక కొందరు, వ్యాధి లక్షణాలపై అవగాహన లేక మరికొందరు, వ్యయ ప్రయాసలు ఓర్చే పరిస్థితి లేక ఇంకొందరు ఇబ్బంది పడుతుంటారు. ఇప్పుడు అలాంటి వారు ఆరోగ్య మహిళ కేంద్రాలకు వెళ్లి ఉచితంగా వైద్యం, పరీక్షలు, మందులు పొందుతున్నారు.మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా అమలు చేస్తేన్న ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నది. మహిళలందరూ ఆరోగ్య మహిళ క్లినిక్స్ సద్వినియోగం చేసుకోవాలని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.

# సంపాదకీయం

## సంచలనంగా మారిన 'ది ప్రింట్' కథనంలో ఏముంది? ఏం చెప్పింది?

ప్రధాన మీడియా అన్నంతనే కొన్నేళ్ల క్రితం వరకు దినపత్రికలను మాత్రమే పరిగణించేవారు. తర్వాతి కాలంలో టీవీ చానళ్లు కూడా వచ్చి చేరాయి. ఇప్పుడు వెబ్ మీడియా కూడా ప్రధాన మీడియా స్రవంతిలో చేరింది. లెక్కలేనెన్ని వెబ్ సైట్లు ఉన్నా.. కొన్ని సైట్లలో వచ్చే వార్తలకు ఉండే స్పందన.. ఆ కథనాల్ని ప్రింట్ మీడియా సైతం ఫాలో అయ్యే పరిస్థితి. ఇప్పుడు అలాంటి పరిస్థితే నెలకొంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సంక్షేమ పథకాల పేరుతో అందజేస్తున్న ఉచిత తాయిలాలు ఆయా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని ఎంత దారుణంగా మారుస్తాయన్నది పెద్ద చర్చగా మారింది. ఇదే సమయంలో ప్రపంచ దేశాలకు శ్రీలంక ఆర్థిక పతనం ఒక పెద్ద పాఠంగా మారింది. చరిత్రలో ఎప్పుడూ చూడనంత ఆర్థిక సంక్షోభాన్ని చూస్తున్న శ్రీలంకను చూసి చాలా త్వరగా పాఠాలు నేర్చుకోవాలని.. లేకుంటే అలాంటి పరిస్థితులు ఏర్పడినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటూ చేస్తున్న హెచ్చరికలు ఇప్పుడు అందరిని ఆకర్షిస్తున్నాయి. పెట్రోల్.. డీజిల్ లాంటి నిత్యవసరాల కోసం గంటల కొద్దీ క్యూలైన్లలో నిలవాల్సిన పరిస్థితి ప్రస్తుతం శ్రీలంకలో ఉంది. అప్పుల కొండ భారీగా పెరగటంతో 51 బిలియన్ డాలర్ల విదేశీ రుణాల్ని చెల్లించే పరిస్థితి లేదని ప్రభుత్వం ప్రకటించింది. ఇలాంటివేళ.. దేశంలోని ఐదు రాష్ట్రాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల విషయంలో పునరాలోచించుకోకుంటే శ్రీలంక లాంటి పరిస్థితి మనకూ తప్పదని తేల్చింది. శ్రీలంక ఆర్థిక సంక్షోభం నుంచి పంజాబ్.. బిహార్.. రాజస్థాన్.. ఆంధ్రప్రదేశ్.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు మేల్కోవాల్సిన అవసరం ఉందని.. ఆయా రాష్ట్రాల్లో ఉచిత పథకాలు.. అప్పులకు తక్షణమే కోత పెట్టాల్సిన అవసరం ఉందని తేల్చింది. ఈ కథనంలో పేర్కొన్న కీలక అంశాల్ని చూస్తే.. కరోనాతో కొత్త కష్టాలు మొదలైతే.. అంతకు రెండేళ్ల ముందు నుంచి రాష్ట్రాల సొంత రెవెన్యూ రాబడులు తగ్గటంతో అప్పుల మీద ఆధారపడాల్సి వస్తోంది. 14వ ఆర్థిక సంఘం కాలపరిమితి ముగిసిన తర్వాత రాష్ట్రాలు తమ ఆదాయాల్ని ఖర్చు చేసే విషయంలో వారికి వెసులుబాటు లభించింది. చాలా రాష్ట్రాలు ప్రజాకర్షక పథకాల పైనే ఎక్కువగా ఖర్చు చేయటంతో రెవెన్యూ రాబడుల్లో పెరుగుదల తగ్గింది. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో గడిచిన ఐదేళ్లలో రెవెన్యూ రాబడుల కంటే వడ్డీ చెల్లింపుల్లో పెరుగుదల ఎక్కువగా ఉంది. పలు రాష్ట్రాలు అప్పుల ఊబిలో చిక్కుకుపోయి వాటిని తీర్చలేని పరిస్థితి నెలకొంది. తాజాగా ఎన్నికలు జరిగిన పంజాబ్.. యూపీ రాష్ట్రాల్లో అనేక ప్రజాకర్షక పథకాల్ని ప్రకటించారు. వీటితో ఆ రాష్ట్రాలు మరింత అప్పుల పాలు కావటం ఖాయం. బీజేపీ ఏలుబడిలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ రాష్ట్ర రాబడి ఐదేళ్లలో 5 శాతం పెరుగుదల ఉంటే.. వడ్డీ చెల్లింపుల్లో పెరుగుదల రేటు 6 శాతానికి పెరిగింది. ఏపీ.. బిహార్.. రాజస్థాన్ రాష్ట్రాల్లో అప్పుల పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. ఏపీలో 2021-22 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి మొత్తం రుణం రూ.3.89 లక్షల కోట్లకు చేరితే.. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది రూ.40వేల కోట్లు ఎక్కువ. ఏపీ జీఎస్ డీపీలో అప్పు 32.4 శాతానికి చేరుకుంది. ఈ సంచలన కథనంలో చెప్పిన లెక్కల ప్రకారం దేశంలో అత్యధిక రుణ భారం పంజాబ్ రాష్ట్రానిది. ఆ రాష్ట్ర జీఎస్ డీపీలో అప్పుల వాటా ఏకంగా 53 శాతం. ఏపీలో ఉన్న మొత్తం చెల్లింపుల భారం రూ.7.76 లక్షల కోట్లను పరిగణలోకి తీసుకుంటే జీఎస్ డీపీలో అప్పుల భారం వాటా 76 శాతంగా ఉంది. అంటే పంజాబ్ కంటే ఏపీ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందన్న మాట.

# అర్సపల్లి ఆర్వోబీకి రూ. 127.5 కోట్లు



నిజామాబాద్: నిజామాబాద్ శివారులోని అర్సపల్లి వద్ద రైల్వే పైవంతెన నిర్మాణ పనులకు కేంద్రం ఆమోదించింది. దీని నిర్మాణానికి రూ.127.50 కోట్ల మంజూరుకు అంగీకారం తెలిపింది. కంఠేశ్వర్ బైపాస్ నుంచి అర్సపల్లి రైల్వేగేటు మీదుగా బోధన్ రోడ్డును కలుపుతూ పైవంతెన నిర్మాణాన్ని ప్రతిపాదించారు. సికింద్రాబాద్-మన్మాడ్ ప్రధాన రైల్వేలైను 191 ఎల్‌సీ వద్ద ఆర్వోబీ చేపట్టాల్సి ఉంటుంది. రూ.137.50 కోట్లతో అంచనాలు రూపొందించారు. ఇందులో భూసేకరణకు రూ.10 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వాటాగా ఉండనుంది. రెండేళ్లుగా నిధుల కోసం ప్రయత్నాలు జరిగాయి. ఎట్టకేలకు ఆమోదం లభించింది.అలైన్‌మెంట్‌పై సర్వే.. అర్సపల్లి వద్ద నాలుగు వరుసలతో ఆర్వోబీ నిర్మించనున్నారు. రైల్వేట్రాక్ అటువైపుగా అర్సపల్లి చెరువు, బోధన్‌రోడ్డు వైపు గల రామర్తి చెరువుల మీదుగా కిలోమీటరు దూరంతో వారధి నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రెండువైపులా అప్రోచ్ రోడ్లు ఉండనున్నాయి. అర్సపల్లి వైపు నుంచి గేటు మీదుగా వంతెనను రామర్తి చెరువును దాటిస్తూ బోధన్ రోడ్డుకు కలిపే అవకాశం ఉన్నట్లుగా చెబుతున్నారు. అలైన్‌మెంట్ విషయంలో ఇంకా సర్వే జరుగుతోంది.కేంద్రానికి.. ఎంపీ కృతజ్ఞతలు.: రైల్వే పనులకు రూ.12 కోట్లు, వంతెన, అప్రోచ్ రోడ్లకు రూ.115.50 కోట్లు.. మొత్తంగా రూ.127.50 కోట్లు కేంద్రం ఇవ్వనుందని ఎంపీ ధర్మపురి అర్వింద్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టును సేతుబంధన్ పథకం కింద మంజూరు చేసినట్లు వెల్లడించారు. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ నుంచి నిధులు విడుదల అవుతాయన్నారు. ఈ పనులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్అండ్‌బీ ద్వారా చేపట్టనుందని వివరించారు. పాలన అనుమతులు త్వరగా మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నిధులు మంజూరు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ నేరాలకు అడ్డుకట్ట పడేనా?



జనగామ : రోజు రోజుకూ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సైబర్ మోసాలూ పెరిగిపోతున్నాయి. బ్యాంకింగ్, రుణాలు, వస్తువుల కొనుగోళ్లు, వాహనాల క్రయ విక్రయాలు... ఇలా అన్ని వ్యవహారాలను ఆన్‌లైన్‌లోనే చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లు దీన్ని ఆసరాగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారు. అమాయకులకు గాలం వేసి రూ.లక్షల సొమ్ము కొల్లగొడుతున్నారు. విద్యావంతులు, నిరక్షరాస్యులు అనే తేడా లేకుండా అన్ని వర్గాల వారు సైబర్ మోసాల ఉచ్చులో చిక్కుకొని నష్టపోతున్నారు. 2022 ఏడాదిలో జిల్లాలో సైబర్ నేరాల కేసులు అధికంగా నమోదయ్యాయి.

పెరుగుతున్న కేసులు

జిల్లాలో 2021 సంవత్సరంతో పోలిస్తే 2022 సంవత్సంలో అధికంగా సైబర్ నేరాల కేసులు నమోదయ్యాయి. వరంగల్ కమిషనరేట్ పరిధిలో వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలు ఉన్నాయి. అపరిచిత వ్యక్తులు కొందరికి ఫోన్ చేసి.. మీ ఫోన్‌కు వచ్చిన లింక్‌ను క్లిక్ చేయాలని, తర్వాత ఓటీపీ నెంబర్ చెప్పాలని కోరతాడు. నెంబర్ చెప్పగానే బాధితుల బ్యాంకు ఖాతాలోని నగదును చోరీ చేస్తారు. ఇలాంటి కేసులు అధికంగా జరుగుతున్నాయి. అలాగే ఏటీఎం కార్డు, పాన్ కార్డు వచ్చిందని చెప్పి మోసగిస్తున్నారు. పాత వాహనాల వేలం, బ్యాంకు రుణాల యాప్‌లతో పలువురు మోసపోతున్నారు. కొందరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తుండగా.. మరికొందరు బయటకు చెప్పుకోవడం లేదని తెలిసింది. ఆన్‌లైన్ యాప్‌లను నమ్మొద్దని, అపరితుల నుంచి వచ్చే ఫోన్లకు స్పందించొద్దని, ఓటీపీలను వెల్లడించొద్దంటూ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బ్యాంకుల అధికారులు కూడా తమ ఖాతాదారులను అప్రమత్తం చేస్తున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-పి.సీతారాం, వెస్ట్‌జోన్ డీసీపీ

జిల్లాలో ప్రజలు సైబర్ నేరాలపై పూర్తి అప్రమత్తంగా ఉండాలి. అపరిత వ్యక్తుల ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దు ఓటీపీ అడిగితే చెప్పకూడదు. సైబర్ నేరానికి గురైతే వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్(ఎన్‌సీఆర్పీ) 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి. సదరు ఫిర్యాదు పోలీస్ స్టేషన్లకు కూడా వస్తోంది. వేగంగా విచారణకు సాధ్యమవుతోంది.

'ఓ ఆన్‌లైన్ యాప్‌లో డబ్బులు జమ చేస్తే అధిక వడ్డీ చెల్లిస్తామని ప్రకటించడంతో బచ్చన్నపేట మండలానికి చెందిన బాధితుడు రోజుకు రూ.50 వేలు, రూ.లక్ష చొప్పున ఆన్‌లైన్‌లో బదిలీ చేశాడు. సదరు యాప్ నిర్వాహకులు మొదట్లో అధికంగా వడ్డీ చెల్లించడంతో బాధితుడికి ఆశ కలిగింది. దీంతో రూ.70 లక్షల వరకు యాప్ నిర్వాహకులకు బదిలీ చేశాడు. రూ.20 లక్షలు తిరిగి తీసుకున్నాడు. యాప్ నిర్వాహకులు మిగతా రూ.50 లక్షలు ఇవ్వలేదు. అంతేకాక బాధితుడితో ట్రాన్సాక్షన్ చేయడం మానుకున్నారు. దీంతో తాను మోసపోయిట్లు బాధితుడు గుర్తించాడు. పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. ఆయన లాగా ఆన్‌లైన్ యాప్‌లతో మోసపోయి రూ.లక్షల డబ్బులు నష్టపోయిన బాధితులు మండలంలో సుమారు పది మంది ఉన్నట్లు తెలిసింది'

'జఫర్‌గఢ్‌కు చెందిన ఓ వ్యక్తి చరవాణికి అపరిచిత వ్యక్తి నుంచి ఫోన్‌కాల్ రావడంతో మాట్లాడారు. 'మీరు ఆన్‌లైన్ బ్యాంకు ద్వారా రూ.2 లక్షల క్రెడిట్ కార్డు పొందేందుకు అర్హులయ్యారు. మీ ఆధార్ నెంబర్‌తో పాటు ఓటీపీ చెప్పాల'ని కోరాడు. దీన్ని నమ్మిన బాధితుడు ఓటీపీ చెప్పడంతో ఆయన బ్యాంకు ఖాతాలో ఉన్న రూ.లక్షను సైబర్ నేరగాడు కాజేశాడు. ఇలాంటి మోసాలు ప్రతి రోజూ జిల్లాలో ఏదో ఒక మండలంలో చోటు చేసుకుంటున్నాయి.'

# 'ప్రసాద్'.. రామప్పకు వరం!



ములుగు : యునెస్కో గుర్తింపుతో రామప్ప ఖ్యాతి విశ్వవ్యాప్తమైంది. ఆలయానికి భక్తులు, పర్యాటకులు పోటెత్తుతున్నారు. సందర్శకులకు మెరుగైన వసతులు కల్పించాల్సిన అవసరం ఏర్పడింది. యునెస్కో సైతం అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కల్పించాలని నిర్దేశించింది. అందుకు తగినట్లుగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి.

మొదటి ప్రతిపాదిత ప్రాంతంలో చేపట్టనున్న పనులు (10 ఎకరాల్లో)

పని: ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్

కేటాయించిన నిధులు: రూ.21.56 కోట్లు

కేటాయించనున్న స్థలం: 6,772 చదరపు మీటర్లు

ఏం చేస్తారు: రెండు అంతస్తుల భవనం నిర్మిస్తారు. అందులో రిసెప్షన్, పర్యాటకుల సమాచార కేంద్రం, వెయిటింగ్ హాలు, సమావేశ మందిరం, జ్ఞానకేంద్రం, ఆధ్యాత్మిక కేంద్రం, సత్సంగ్ హాలు, పోలీస్ గది, చారిత్రక, సంస్కృతి కేంద్రం, నిల్వ, తనిఖీ కేంద్రాలు, చిత్రకళా మందిర్ (4డీ మూవీ హాల్), ఆధ్యాత్మిక గ్రంథాలయం, ప్రజా మరుగుదొడ్లు, క్లోక్ రూమ్, మెడికల్ రూమ్, చైల్డ్ కేర్ ఏరియా, అడ్మిన్ రూమ్ ఉంటాయి.

వీటితో పాటు కాకతీయ కళాతోరణం, ఫౌంటేన్ నిర్మాణం, సెక్యూరిటీ క్యాబిన్, సంప్, సీవేజ్ ట్రీట్మెంట్ నిర్మాణం, కార్పెట్ గడ్డి, పొదలు, వివిధ రకాల మొక్కలు, సూక్ష్మ నీటిపారుదల, బెంచీలు, పిల్లల ఆడుకునే పరికరాలు, గేజ్‌బోస్, వాటర్ కూలర్లు, డస్ట్ బిన్నులు, టికెట్ కౌంటర్ ఏర్పాటు చేస్తారు. వీటి కోసం మొత్తం రూ. 34.89 కోట్లు వెచ్చించనున్నారు.

రెండో ప్రతిపాదిత ప్రాంతంలో చేపట్టనున్న పనులు (27 ఎకరాల్లో..)

ప్రహరీ నిర్మాణానికి రూ.1.51 కోట్లు, మట్టి, మొరం నింపేందుకు, చదును చేసేందుకు రూ. 55.47 లక్షలు, ఆంఫీ థియేటర్‌కు రూ.89.62 లక్షలు, మొదటి ప్రతిపాదిత స్థలం మాదిరిగా కాకతీయ కళాతోరణం, ఫౌంటేన్ నిర్మాణం, పచ్చదనం, సుందరీకణ పనులు చేపడతారు. వీటన్నింటికీ రూ. 6.76 కోట్లు కేటాయించనున్నారు.

3వ ప్రతిపాదిత ప్రాంతంలో..

రామప్ప సరస్సులో రూ.46 లక్షలతో ఫ్లోటింగ్ జెట్టీ బోట్, రూ.99.90 లక్షలతో 80 సీట్ల సామర్థ్యం గల క్రూయిజ్ బోట్ ఏర్పాటు చేస్తారు. రూ.1.50 లక్షలతో 20 చోట్ల బెంచీలు, 3.30 లక్షలతో విద్యుత్తు దీపాల కోసం స్తంభాల ఏర్పాటు, రూ.64.38 లక్షలతో రెయిలింగ్, రూ.13.89 లక్షలతో పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువుల ఏర్పాటు, పచ్చదనం, తదితర పనులకు రూ.2.82 కోట్లు కేటాయించనున్నారు.

4వ ప్రతిపాదిత ప్రాంతంలో..

రూ. 41.20 లక్షలతో 8 బ్యాటరీ వాహనాలు, రూ. 16.19 లక్షలతో సీసీటీవీ ఏర్పాటు, రూ. 10 లక్షలతో ఐటీ పనులు. రూ.82.41 జాతీయ రహదారి రెండు వైపులా స్వాగత తోరణాలు, రూ. 3.90 కోట్లతో త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్, రూ. 15.90 కోట్లతో డిస్‌ప్లే బోర్డులు.. వీటన్నింగటికి రూ. 5.55 కోట్లు కేటాయిస్తారు.

కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ రామప్పను తీర్థయాత్రల పునరుజ్జీవనం, ఆధ్యాత్మిక వారసత్వ వృద్ధి పథకం (ప్రసాద్)లో చేర్చింది. రూ. 61.99 కోట్లు కేటాయించే అవకాశం ఉంది. గత నెల 28న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయా పనులకు శంకుస్థాపన చేశారు. పనులన్నీ పూర్తయితే రామప్ప ఎంతో అభివృద్ధి చెందుతుంది. నాలుగు విభాగాలుగా విభజించి మొత్తం 37 ఎకరాల్లో పనులు చేపట్టనున్నారు. దాదాపు రెండేళ్లలో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించారు.

# నవోదయం పిలుస్తుంది..!

కూసుమంచి : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సమగ్ర, ఆధునిక విద్యను ఉచితంగా అందిస్తున్న విద్యాలయాలు.. జవహర్ నవోదయ. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతున్న ఈ విద్యాలయాల్లో విద్యార్థి ప్రవేశం పొందగలిగితే... సమగ్ర విద్యతోపాటు సమాజంపై సంపూర్ణ అవగాహన, పరిపూర్ణత సాధిస్తారు. ఆరో తరగతిలో ప్రవేశ పరీక్ష ద్వారా నవోదయ విద్యాలయ సమితి విద్యార్థులకు ప్రవేశం కల్పించి ప్లస్‌టూ వరకు ఉచిత వసతితోపాటు విద్యనందిస్తుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి కూసుమంచి మండలం పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయలో వచ్చే విద్యాసంవత్సరం (2023-2024) ఆరో తరగతిలో ప్రవేశానికి విద్యాలయ యజమాన్యం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో దరఖాస్తు చేసుకునే విద్యార్థుల అర్హత, దరఖాస్తు చేసుకునే విధానంపై ప్రత్యేక కథనం..

ఏటా 80 మందికి అవకాశం..!




జవహర్ నవోదయ విద్యాలయలో ప్రతిఏటా ఆరో తరగతిలో 80 మందికి ప్రవేశం కల్పిస్తారు. ప్రవేశ పరీక్ష నిర్వహించడం ద్వారా ఎంపిక జరుగుతుంది. తిరిగి 9వ తరగతి, ప్లస్ వన్‌లో ఖాళీలను భర్తీ, చేస్తారు. ప్రవేశ పరీక్షతోనే ఖాళీల భర్తీ జరుగుతుంది.

అర్హులు ఎవరు?

ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో కానీ వరసగా 3, 4, 5 తరగతులు చదవాలి. 3, 4 తరగతులు ఉత్తీర్ణులై ప్రస్తుతం ఐదో తరగతి చదువుతూ ఉండాలి. అంతేకాకుండా దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 2011 మే 1వ తేదీ నుంచి 2013 ఏప్రిల్ 30వ తేదీలోగా జన్మించిన వారు మాత్రమే అర్హులు.

# వినియోగదారులపై నయా బాదుడు..

కామారెడ్డి : విద్యుత్తు సంస్థల నిర్ణయంతో సగటు జీవులకు తిప్పలు తప్పడం లేదు. గతేడాది వినియోగదారుల నుంచి అభివృద్ధి ఛార్జీల పేరుతో డబ్బులు వసూలు చేసిన అధికారులు ఈ ఏడాది మొదటి నెలలోనే అదే దారిలో ముందుకెళ్తున్నారు. వినియోగదారులపై ఏసీడీ(అడ్వాన్స్ కంజప్షన్ డిపాజిట్) వసూలుకు రంగం సిద్ధం చేశారు. ఇప్పటికే కొందరికి బిల్లు, ఏసీడీలు కలిపి పంపించారు. ఇది వరకు నెలకు 300 యూనిట్ల కంటే అధికంగా వినియోగించే వారికి మాత్రమే ఏసీడీ ఛార్జీలు వసూలు చేసేవారు. ఇప్పుడు అంతకంటే తక్కువ యూనిట్లు వినియోగించినా బాదుడు తప్పడం లేదు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సర్వీస్ సామర్థ్యం కంటే అధికంగా విద్యుత్తు వినియోగించే వారికి ఏసీడీ ఛార్జీలు తప్పేలా లేవు. అధికారులు మాత్రం ఇవి కేవలం సెక్యూరిటీ డిపాజిట్లని పేర్కొంటున్నారు. గతేడాది ఇష్టానుసారంగా బిల్లులు పెంచడంతోపాటు వివిధ ఛార్జీలు వడ్డించిన విద్యుత్తు సంస్థలు ఆరు నెలలు గడవక ముందే మళ్లీ వసూలు చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.


గతేడాదే భారీగా వడ్డింపు..

విద్యుత్తు అధికారులు గతేడాది రెండుమార్లు భారం మోపారు. గృహ వినియోగదారులకు యూనిట్‌కు 50 పైసలు, వాణిజ్య వినియోగదారులకు యూనిట్‌కు రూపాయి చొప్పున పెంచారు. దీనివల్ల రూ.300- 400 బిల్లు అధికంగా వస్తోంది. ఇవి కాకుండా ప్రతి నెల కస్టమర్ ఛార్జీలు విధిస్తూనే ఉన్నారు. అనుమతి పొందిన లోడ్ కంటే అధికంగా వాడుతున్నారంటూ భారీగా డెవలప్‌మెంట్ ఛార్జీలు విధించారు. ఒక్కొక్కరికి రూ.2 - 6 వేల వరకు వేశారు. తాజాగా ఏసీడీ వసూల్ చేయడానికి ఈఆర్‌సీ(ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్) అనుమతి ఇచ్చిందని అధికారులు పేర్కొంటున్నారు. డెవలప్‌మెంట్ ఛార్జీలు వసూలు చేసి ఏడాది గడవక ముందే మళ్లీ విధించడం ఏంటని పౌరులు ప్రశ్నిస్తున్నారు.

అవి డిపాజిట్లు మాత్రమే

- రమేశ్‌బాబు, ఎస్ఈ, ఎన్‌పీడీసీఎల్, కామారెడ్డి

వినియోగదారుల నుంచి ఏసీడీని తీసుకుంటున్నాం. అవి ఛార్జీలు కాదు.. డిపాజిట్లు మాత్రమే. సర్వీసు తీసుకున్నప్పటి లోడ్ సామర్థ్యం ఆధారంగా విధిస్తున్నాం. వినియోగదారుడు ఒక వేళ బిల్లు చెల్లించకుంటే 30 రోజుల సమయం ఇస్తాం. ఆలోగా మరో నెల బిల్లు వస్తుంది. అందుకే రెండు నెలల అడ్వాన్స్ సంస్థ వద్ద ఉంచుకుంటున్నాం.



(ఏసీడీ) అడ్వాన్స్ కంజప్షన్ డిపాజిట్ అంటే..

విద్యుత్తు వినియోగదారులకు ఏసీడీ అంటే తెలియడం లేదు. సర్వీసులు తీసుకున్నప్పుడు వారికి అవసరాలను బట్టి ఒక కిలో లేదా రెండు కిలో వాట్ సామర్థ్యం తీసుకుంటారు. దాని ప్రకారమే అధికారులు డిపాజిట్ తీసుకుని మీటర్లు అమర్చుతారు. దాని కంటే అధికంగా వాడినట్లు తేలితే ఏసీడీ తీసుకుంటారు.

ఉదాహరణకు.. ఒక వినియోగదారుడు తాను పొందిన సర్వీసు ప్రకారం ఏడాదికి 1200 యూనిట్ల వరకు వినియోగించుకోవాలి. ఒకవేళ 1400 యూనిట్ల వాడితే 200 యూనిట్లకు సంబంధించి ఏసీడీ సేకరిస్తారు. ఈ లెక్కన ఒక్కో బిల్లుపై రూ.500- 1000 వరకు అదనంగా వసూలు చేస్తారు. ఏడాదికాలంగా వినియోగించిన విద్యుత్తు, సర్వీస్ సామర్థ్యాలను లెక్కగట్టి ప్రస్తుతం బిల్లులు, ఏసీడీలు విధిస్తున్నారు. ఈ చిత్రంలో కనిపిస్తున్న విద్యుత్తు బిల్లు ఎల్లారెడ్డి ఈఆర్‌వో పరిధిలోని జి.లింగమూర్తి అనే వినియోగదారుడికి సంబంధించినది. ఈయన కేటగిరి 1ఏ పరిధిలోనే ఉన్నారు. డిసెంబరు నెలలో కేవలం 45 యూనిట్లు వినియోగించుకోగా రూ.140 బిల్లు వచ్చింది. ఇంత వరకు బాగానే ఉన్నా.. దాని కింద ఏసీడీ డ్యూ పేరిట అదనంగా రూ.432 రావడం చూసి అవాక్కయ్యారు.

## మన్మథుడికే మతిపోగొట్టేసేలా..ఆ లుక్కేంటి పాప

అక్షర గౌడ అందాలు చూస్తే సామాన్యులకే కాదు, ఏకంగా ఆ మన్మథుడికే మతి తప్పేస్తుంది. చూడగానే ఆకర్షించే అందం ఆమె సొంతం. కానీ, ఇండస్ట్రీలో క్లిక్ అవ్వాలంటే అందం ఒక్కటే సరిపోదు. కూసంత అదృష్టం కూడా ఉండాలి. అయితే, అందం ఎంత ఉన్నా, అక్షర గౌడకు అదృష్టం మాత్రం కాస్త తక్కువ అనే చెప్పాలి. సినిమాల సంగతి ఎలా ఉన్నా, ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో ఎలాంటి హద్దులు లేవనే చెప్పాలి. సోషల్ మీడియాలో తనకు నచ్చిన విధంగా ఫోటోలకు ఫోజులు ఇస్తూ, కుర్రాళ్లకు నిద్రలేకుండా చేస్తూ ఉంటుంది. తాజాగా



కూడా ఓ ఫోటో షేర్ చేసింది. అందులో తన ఎద అందాలను ఎరగా వేసేసింది. మెస్సీ హెయిర్ తో పింక్ కలర్ బ్రాలో ఎద అందాలు క్లియర్ గా కనిపించేలా ఫోటోలకు ఫోజులు వ్వడం విశేషం. ఆ ఫోజులకు ఈ వర్షాకాలంలోనూ ప్రేక్షకులకు చెమటలు పట్టేస్తున్నాయి. ఈ ఒక్క ఫోటోనే కాదు, ఆమె సోషల్ మీడియా మొత్తం సోకుల జాతరే ఉంటుంది. చూసుకున్నోడికి చూసుకున్నంత అన్నట్లుగా తన సోకులను ఆరబోస్తూ ఉంటుంది. అందుకే ఈ బ్యూటీ కి ఫాలోయింగ్ కూడా ఎక్కువే. ఆమెకు కేవలం ఇన్ స్టాగ్రామ్ లో 469వేల మంది ఫాలోవర్స్ ఉన్నారు. కాగా,ఈ కన్నడ అందం, టాలీవుడ్ లో సెటిల్ అవ్వాలని చాలా ప్రయత్నించింది. ఏకంగా బోల్డ్ సీన్స్ లోనూ, గ్లామర్ ఒలకపోయడంలోనూ ఎలాంటి హద్దులు పెట్టుకోలేదు.

కానీ, పాపం ఎందుకో క్లిక్ అవ్వలేదు. అక్షర గౌడ కన్నడ అమ్మాయి కాగా, అన్ని ఇండస్ట్రీల్లోనూ గుర్తింపు తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. 2011లో తన సినీ కెరీర్ ని ప్రారంభించింది. 2019లో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. నాగార్జున మన్మథుడు సినిమాలో ఓ కీలక పాత్రలో మెరిసింది. అందులో నాగార్జునకు ఏకంగా లిప్ లాక్ కూడా ఇచ్చింది. అప్పుడే అందరి దృష్టి ఆకర్షించింది. కానీ, ఆ మూవీ ప్లాప్ కావడం ఈ బ్యూటీ కెరీర్ పై దెబ్బ వేసింది. ఇక, ఇటీవల దాస్ కా దమ్కీ మూవీలోనూ మెరిసింది. ఈ బ్యూటీ ఇప్పటి వరకు తమిళ, కన్నడ, హిందీ, తెలుగు చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం 'సూర్పనగై' తమిళ చిత్రంలో నటిస్తోంది.

## ఈరోజు కోసమే ఇన్నాళ్లు ఎదురుచూశా : వైష్ణవి చైతన్య

బేబీ సినిమా లో హీరోయిన్ గా నటించిన వైష్ణవి చైతన్య ఇదివరకు షార్ట్ ఫిలిమ్స్ వెబ్ సీరీస్ లలో నటించింది. ఆమె చేసిన ప్రయత్నాలన్నీ కలిసి బేబీ లో ఛాన్స్ వచ్చేలా చేశాయి. బేబీ సక్సెస్ లో వైష్ణవికి తప్పకుండా క్రెడిట్ ఇవ్వాల్సిందే. మొదటి సినిమా లోనే బాగా డెప్త్ ఉన్న పాత్ర చేసి ఆమె మెప్పించారు. ఇక బేబీ బ్లాక్ బస్టర్ ఈవెంట్ లో వైష్ణవి స్పీచ్ కూడా అందరిని సర్ ప్రైజ్ చేసింది. బేబీ ఈవెంట్ లో వైష్ణవి చైతన్య మాట్లాడుతూ.. బేబీ కల్ట్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ కు వచ్చిన అల్లు అరవింద్ విజయ్ దేవరకొండ బన్నీ వాసు మారుతి నాగబాబు గారికి థాంక్స్. ఈ సినిమాతో నన్ను నేను ఈ కొత్త ప్రపంచానికి స్వాగతం చెప్పుకుంటున్నా.. తెలుగు అమ్మాయి అద్భుతంగా నటించిందని అందరు అంటుంటే మస్త్ ఖుషీ గా ఉంది. తెలుగు అమ్మాయిలకు ఛాన్స్ లు రావనే ఎక్కడ నుంచి వచ్చిందో



తెలియదు. అలాంటి మాటలు విని ప్రయత్నం చేయూకుండా చాలామంది అమ్మాయిలు ఆగిపోతున్నారని వైష్ణవి చైతన్య అన్నారు. ఇక్కడ రాణించాలంటే ప్రతీ ఒక్కరు ట్రై చేయాలి. నాకు సాయి రాజేష్ ఎస్.కె.ఎన్ దొరికినట్టు ఎవరైతే ట్రై చేస్తారో వారికి ఇలాంటి వాళ్లు దొరుకుతారు. మాలాంటి కొత్త ఫేస్ లకు ఇన్ని పైసలు ఖర్చు పెట్టి సినిమా తీసినందుకు ధన్యవాదాలు చెప్పారు. ఈ సినిమాకు రియల్ హీరోలు విజయ్ బుల్గానిన్ బాల్ రెడ్డి సురేష్ కళ్యాణ్ చక్రవర్తి అనంత్ శ్రీరామ్ లే.. ఈ హిట్ వెనుక వారంతా ఉన్నారు. వాళ్లందరికీ థాంక్స్ అని చెప్పారు వైష్ణవి. ఈ సినిమా చూసొచ్చిన మారుతి గారు బన్నీ వాసు గారు చెబుతుంటే నమ్మలేకపోయాం.. ఫస్ట్ డే థియేటర్ లో రెస్పాన్స్ చూస్తే వేరే ప్రపంచాన్ని చూసినట్టు అనిపించింది. అంత పెద్ద స్క్రీన్ పై నన్ను నేను చూసుకున్న తర్వాత ఇన్ని రోజులు ఎదురుచూసింది ఈరోజు కోసమే కదా అనిపించిందని అన్నారు వైష్ణవి చైతన్య. జూలై 14 నా జీవితం లో ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు. ఈ ఈవెంట్ కు మమ్మీ డాడీ వచ్చారు. చిన్నప్పటి నుంచి నేను ఏది చేఇనా వారు సపోర్ట్ గా ఉన్నారు. వారు సపోర్ట్ చేసినందుకే నేను ఈరోజు ఇక్కడ ఉన్నానని అన్నారు వైష్ణవి. ఈరోజు గుర్తుపెట్టుకోండి ఫ్యూచర్ లో మీరు ఇంకా ఆనందంగా ఉండే రోజులు వస్తున్నాయి.. మిమ్మల్ని ఇంకా సంతోషంగా ఉంచేలా ప్రయత్నిస్తానని వైష్ణవి అన్నారు.




## టాప్ లెస్ ఫోటోలతో పిచెక్కిస్తున్న మృణాల్



హిందీ బుల్లి తెర.. వెండి తెర ప్రేక్షకులను తన అందాలతో నటనతో మెప్పించిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. ఈ అమ్మడు తెలుగు లో సీతారామం సినిమా తో ఎంట్రీ మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. దుల్కర్ సల్మాన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సౌత్ లో మొదటి సినిమా తోనే భారీ విజయాన్ని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నానితో హాయ్ నాన్న సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. మరో వైపు విజయ్ దేవరకొండతో కూడా ఒక సినిమాలో మృణాల్ ఠాకూర్ నటించేందుకు రెడీ అయ్యింది. హీరోయిన్ గా టాలీవుడ్ లో ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినీ ఆఫర్లు దక్కించుకుంది. హీరోయిన్ గా మృణాల్ ఠాకూర్ కాస్త పద్దతైన పాత్రల్లో కనిపించినా సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడు రెచ్చి పోయి అందాల ఆరబోత చేస్తూ ఉంటుంది. గతంలో పలు సార్లు ఈ అమ్మడి స్కిన్ షో ఫోటోలు వీడియోలు వైరల్ అయ్యాయి. తాజాగా మరోసారి ఈ అమ్మడి టాప్ లెస్ క్లీవేజ్ షో అందాల ఆరబోత ఫోటోలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. నెటిజన్స్ కి పిచెక్కిస్తున్న మృణాల్ ఠాకూర్ టాప్ లెస్ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ రేంజ్ లో స్కిన్ షో చేస్తున్న మృణాల్ ఠాకూర్ ను తెలుగు ప్రేక్షకులు వెండి తెరపై మరిన్ని సినిమాల్లో చూడాలని కోరుకుంటున్నారు. వెండి తెరపై కూడా ఈ అమ్మడు ముందు ముందు హాట్ షో చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## ఈ ప్రేమ్ కుమార్ కి పెళ్లి అయ్యేనా..




టాలీవుడ్ టాలెంటెడ్ యంగ్ హీరోల్లో సంతోష్ శోభన్ కూడా ఒకడు. గోల్కొండ హై స్కూల్ సినిమాలో చిన్న పిల్లాడిలా కనిపించిన సంతోష్ ఆ తర్వాత హీరోగా అడుగులు వేడయం మొదలుపెట్టాడు. పేపర్ బాయ్ సినిమాతో పూర్తి స్తాయి హీరోగా మారిన సంతోష్ అప్పటి నుంచి వరస అవకాశాలు అందిపుచ్చుకొని ముందుకు దూసుకుపోతున్నాడు. సంతోష్ లోని టాలెంట్ ని గుర్తుంచి డైరెక్టర్లు మంచి ఛాన్సులు ఇస్తున్నప్పటికీ మంచి కమర్షియల్ హిట్ మాత్రం పడలేదనే చెప్పాలి. కథలోనో లేదంటే కథనంలో లోపం కారణంగానో ఎక్కడో సినిమాలు తడపడుతున్నాయి. అందుకే ఇప్పటి వరకు కమర్షియల్ హిట్ పడలేదు. ఇటీవల అన్నీ మంచి శకునములే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ మూవీతో బ్లాక్ బస్టర్ అందుకుంటానని అనుకున్నాడు. కానీ ఆ మూవీ మిక్స్ట టాక్ తెచ్చుకుంది. అయితే ఆయన మరోసారి గట్టిగా హిట్ కొట్టాలని డిసైడ్ అయ్యాడు. అందుకే ప్రేమ్ కుమార్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావాలని డిసైడ్ అయ్యాడు. తాజాగా ప్రేమ్ కుమార్ సినిమా ట్రైలర్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ చిత్రం ద్వారా నటుడు రచయిత అభిషేక్ మహర్షి దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. సారంగ ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై శివ ప్రసాద్ పన్నీరు నిర్మిస్తున్నారు. రాశీ సింగ్ రుచిత సాధినేని హీరోయిన్లుగా యాక్ట్ చేస్తుండగా.. కృష్ణ చైతన్య కృష్ణ తేజ సుదర్శన్ అశోక్ కుమార్ శ్రీ విద్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇక మూవీ ట్రైలర్ విషయానికి వస్తే సంతోష్ శోభన్ టైటిల్ రోల్ ప్లే చేస్తున్నాడు. అందులో అతను పెళ్లి చేసుకోవాలి అనుకుంటాడు. కానీ పాపం తాను ఎవరిని పెళ్లి చేసుకోవాలి అని అనుకున్నా ఏదో ఒక విధంగా పెళ్లి క్యాన్సిల్ అవుతూ ఉంటుంది. చివరకు పెళ్లి అనేది వదిలేసి ఓ డిటెక్టివ్ ఏజెన్సీ పెడతాడు. ఆ తర్వాత ఏమైంది? తన బిజినెస్ క్లిక్ అయ్యిందా? అతనికి జీవితంలో పెళ్లి జరుగుతుందా? అతని జీవితానికి హీరోయిన్లకు ఏంటి సంబంధం? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. మరి ఈ మూవీ తో అయినా సంతోష్ హిట్ అందుకుంటాడో లేదో చూడాలి.

## మజిలి భామ మరో అదిరిపోయే ఛాన్స్..!


మజిలీ సినిమాతో తెలుగు తెరకు ఎంట్రీ ఇచ్చిన భామ దివ్యాన్ష కౌశిక్. శివ నిర్వాణ డైరెక్షన్ లో నాగ చైతన్య, సమంత కలిసి నటించిన ఆ సినిమాలో దివ్యాన్ష ఉన్న కొంత టైం అయినా తన మార్క్ నటనతో ఆకట్టుకుంది. అయితే మజిలీ తర్వాత ఆమెకు వరుస అవకాశాలు వస్తాయని భావించగా ఎందుకో ఆశించిన స్థాయిలో రాలేదు. 3 ఏళ్ల తర్వాత రవితేజ హీరోగా వచ్చిన రామారావు ఆన్ డ్యూటీ సినిమాలో ఛాన్స్ కొట్టేసింది దివ్యాన్ష. ఆ సినిమా ఫెయిల్ అవడంతో అమ్మడికి ఇక అవకాశాలు కష్టమే అనుకున్నారు. కానీ సందీప్ కిషన్ మైఖెల్ సినిమాలో ఆమె మళ్లీ లక్కీ ఛాన్స్ కొట్టేసింది. పాన్ ఇండియా లెవెల్ లో రిలీజైన మైఖెల్ కూడా నిరాశ పరిచింది. అదే కాదు సిద్ధార్థ్ హీరోగా చేసిన టక్కర్ కూడా రీసెంట్ గా వచ్చి డిజాస్టర్ అయ్యింది. ఇన్ని ఫ్లాపులు పడ్డా అసలైతే ఏ హీరోయిన్ కి మరో ఛాన్స్ రావడం కష్టం. కానీ దివ్యాన్ష కౌశిక్ రిజల్ట్ తో సంబంధం



లేకుండా సినిమా అవకాశాలు అందుకుంటుంది. దివ్యాన్ష కౌశిక్ లేటెస్ట్ గ రౌడీ హీరో విజయ్ దేవరకొండ సినిమాలో లక్కీ ఆఫర్ కొట్టేసిందని తెలుస్తుంది. విజయ్ దేవరకొండ పరశురామ్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో దివ్యాన్ష సెకండ్ హీరోయిన్ గా నటించబోతుందని తెలుస్తుంది. ఆల్రెడీ ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుంది. ఆమెతో పాటుగా దివ్యాన్ష కౌశిక్ కి ఈ సినిమాలో అవకాశం లభించినట్టు తెలుస్తుంది. రౌడీ హీరో సినిమాలో ఛాన్స్ అంటే దివ్యాన్ష కౌశిక్ గ్రాఫ్ పెరిగే అవకాశం ఉంది. యాక్టింగ్ లో సోసోగానే అనిపించినా గ్లామర్ తో అయినా తెలుగు ఆడియన్స్ ని తన బుట్టలో వేసుకోవాలని చూస్తున్న దివ్యాన్ష వచ్చిన ఏ చిన్న అవకాశాన్ని వదిలి పెట్టట్లేదు. ఈ క్రమంలోనే అమ్మడికి వరుస అవకాశాలు కూడా తలుపు తడుతున్నాయి. టక్కర్ సినిమా తర్వాత దివ్యాన్షని మర్చిపోవడమే అనుకున్నారు కానీ ఏకంగా విజయ్ దేవరకొండ ఆఫర్ తో సర్ ప్రైజ్ చేస్తుంది దివ్యాన్ష. గీత గోవిందం కాంబో సినిమా కాబట్టి ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. మరి ఈ సినిమా రిజల్ట్ ఏ రేంజ్ లో ఉండబోతుందో చూడాలి. దిల్ రాజు బ్యానర్ లో నిర్మిస్తున్న ఈ సినిమాను కూడా పాన్ ఇండియా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది.

## వర్షానికి బెస్ట్ మ్యూజిక్ కాంబోగా ఆరాధ్య..!

వర్షాకాలం వచ్చేసింది. జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాకాలం చాలా రొమాంటిక్ గా ఉంటుంది. ఈ రొమాంటిక్ సీజన్ లో రొమాంటిక్ పాటలు వింటే ఆ ఫీల్ ఇంకా బాగుంటుంది. ఇప్పుడు ఈ సీజన్ కి బెస్ట్ సాంగ్ మాత్రం ఖుషీలోని ఆరాధ్య పాటే. ఈ విషయం మేం చెప్పడం లేదు. మూవీ టీమ్ చెబుతోంది. మేకర్స్ మూవీని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ఏవేవో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే ఖుషీ టీమ్ ఈ వర్షాకాలంలో ఆరాధ్య పాట వినండి అంటూ పేర్కొనడం గమనార్హం. ఇంతకీ మ్యాటరేంటంటే సమంత విజయ్ దేవర కొండ జంటగా నటిస్తున్న సినిమా ఖుషి. ఈ మూవీ పై రోజు రోజుకీ అంచనాలు పెరిగిపోతున్నాయి. ఈ సినిమా కంప్లీట్ లవ్ స్టోరీ అనే విషయం ఇప్పటికే అర్థమౌతోంది. లవ్ స్టోరీలు తెరకెక్కించడంలో మంచి నేర్పరి అయిన శివ నిర్వాణ ఈ మూవీకి కూడా దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో నిన్ను కోరి మజిలీ తో



హిట్ కొట్టిన ఆయన ఖుషి లో మరో అందమైన ప్రేమ కథను ప్రేక్షకులకు పరిచయం చేయనున్నారు. కాగా ఈ మూవీ నుంచి ఇప్పటి వరకు రెండు పాటలు విడుదల చేయగా రెండూ బాగా క్లిక్ అయ్యాయి. జనాల్లోకి బాగా రీచ్ అయ్యాయి. తాజాగా ఆరాధ్య పాట మాత్రం ఫీల్ గుడ్ సాంగ్ గా జనాలకు చేరువౌతోంది. ఈ పాటను ఈ మాన్ సూన్ సీజన్ లో ఎంజాయ్ చేయండి అంటూ ఓ వీడియో విడుదల చేశారు. సిద్ శ్రీరామ్ ఈ పాట పాడాడు. హేషమ్ అబ్దుల్ వహాబ్ మ్యూజిక్ అందించాడు. అయితే మేకర్స్ చెప్పారు కదా అని మీరు కూడా 'ద పర్ఫెక్ట్ సాంగ్ ఫర్ మాన్ సూన్' అని గూగుల్ లో సెర్చ్ చేయకండి. ఎందుకంటే అందులో వేరే పాటలు వస్తున్నాయి కానీ ఈ పాట రాదు. కేవలం ఇది మేకర్స్ ప్రమోషన్ ఐడియా కావడం విశేషం. ఈ ఖుషీ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. తెలుగు తోపాటు హిందీ తమిళం కన్నడ మలయాళం భాషల్లో ఖుషీ మూవీ రాబోతోంది. ఖుషీ సినిమాలో విజయ్ దేవరకొండ సమంతతోపాటు జయరాం మురళీ శర్మ సచిన్ ఖేడేకర్ లక్ష్మి అలీ రోహిణి వెన్నెల కిశోర్ రాహుల్ రామకృష్ణ నటిస్తున్నారు. సమంత విజయ్ గతంలో మహానటిలో నటించారు. ఇక శివ నిర్వాణ డైరెక్షన్ లో సమంత మజిలీలో నటించారు. ఆమె కెరీర్ బెస్ట్ సినిమాలో ఈ మూవీ కూడా ఉంటుంది. మరి ఈ సినిమాతో ఎలా ఆకట్టుకుంటారో చూడాలి.




# రాష్ట్రంలో కుండపోత.. పొంగిపొర్లుతున్న వాగులు

కుండపోత వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా వాగులు వంకలు ఉరకలెత్తి ప్రవహిస్తున్నాయి. భద్రాచలంలో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. అధికారులు తొలి ప్రమాద హెచ్చరిక జారీచేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యంత్రాంగం సూచిస్తోంది. మరో మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. దీంతో ప్రభుత్వం అప్రమత్తమైంది.

## తెలంగాణలో మరో నాలుగు రోజులు వానలు.. ఎల్లో అలెర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ..!



తెలంగాణలో రాగల నాలుగురోజుల పాటు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. దక్షిణ ఒడిశా, ఉత్తర ఆంధ్రా సమీపంలోని వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఈ నెల 24న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. దీని ప్రభావంతో నాలుగు రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని తెలిపింది. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు కొత్తగూడెం, నిజామాబాద్ జిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో గంటకు 30–40 కిలో మీటర్ల వేగంతో వాన కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఆదివారం నుంచి సోమవారం వరకు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్ జిల్లాలో భారీ వర్షాలు పడతాయని చెప్పింది. సోమవారం నుంచి మంగళవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం నుంచి బుధవారం వరకు ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్‌లో అతిభారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని పేర్కొంది. కొత్తగూడెం, భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని, అదే సమయంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వానలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## నిజాం పాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి : మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్ : తెలంగాణ ప్రజల కన్నీళ్లను 'అగ్నిధార'గా మలిచి నిజాం పాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య అని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన దాశరథి ప్రాతఃస్మరణీయుడు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ మలి దశ ఉద్యమానికీ ప్రేరణనందించిన గొప్ప వ్యక్తి దాశరథి అని మంత్రి కొనియాడారు. దాశరథి జయంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నోటికి అడ్డు, అదుపు లేదు.. గుత్తా సుఖేందర్ రెడ్డి ఫైర్



నల్లగొండ : భువనగిరి కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వెంకట్ రెడ్డి నోటికి అడ్డు, అదుపు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నల్లగొండలో మీడియా ప్రతినిధులతో గుత్తా సుఖేందర్ రెడ్డి చిట్ చాట్ చేశారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని గుత్తా చెప్పారు. కొంతమంది విజ్ఞత లేకుండా మాట్లాడుతున్నారు. తాను భాష ప్రయోగం విషయంలో హుందాగా ఉంటాను. బురదలో రాయి వేసే అలవాటు తనకు లేదన్నారు. జిల్లా మంత్రికి, తనకు ఎటువంటి భేదాభిప్రాయాలు లేవు. జిల్లా అధికారిక వ్యవహారాల్లో తాను ఎన్నడూ జోక్యం చేసుకోలేదు.. చేసుకోను కూడా అని గుత్తా స్పష్టం చేశారు. ఎవరైనా తన వద్దకు వచ్చినా నిబంధనలు ప్రకారం వెళ్లాలని చెబుతాను. అధికారికంగా, రాజకీయంగా ఏం జరిగినా సీఎం కేసీఆర్ దృష్టిలో ఉంటుందన్నారు.

**ఆ విషయంలో పార్టీదే తుది నిర్ణయం..** తన కుమారుడు అమిత్‌కు టికెట్ విషయంలో పార్టీదే తుది నిర్ణయమని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ అవకాశం ఇస్తేనే అమిత్ పోటీ చేస్తారు. టికెట్ కోసం పైరవీలు చేయనని చెప్పారు. వామపక్షాలతో సీట్లు పొత్తు ఖరారు అయ్యాకనే ఉమ్మడి జిల్లాలో అభ్యర్థుల మార్పు క్లారిటీ వచ్చే అవకాశం ఉందన్నారు. వామపక్షాలు బీఆర్ఎస్‌తో పొత్తుకు సుముఖంగా ఉన్నాయని తెలిపారు. ఎక్కడ పని చేసినా రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు ఆత్మవిమర్శ అనేది ఉండాలి. తాను చేసేది కరెక్ట్.. తనకు ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదని అనుకుంటే బొక్కబోర్లా పడటం ఖాయమన్నారు. తమ పనిని ప్రజలు మెచ్చుతున్నారా.. ఎలా రిసీవ్ చేసుకుంటున్నారు అనేది ప్రజాప్రతినిధులు ఆలోచించాలి అని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు.




హైదరాబాద్: పెట్టుబడుల పేరుతో మోసాలు చేస్తున్న 9 మంది సైబర్ నేరగాళ్లను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి భారీగా సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, డెబిట్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ముంబయి, లఖ్‌నవూ, గుజరాత్, హైదరాబాద్‌కు చెందిన ఈ నిందితులకు.. దుబాయ్, చైనాకు చెందిన నేరస్థులతో సంబంధాలున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ముఠా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా రూ.712 కోట్లను కొల్లగొట్టినట్లు పోలీసులు తెలిపారు.

## టైరు పేలి రాంగ్‌రూట్‌లోకి కారు.. ఆపై లారీ ఢీ కొనడంతో ఇద్దరి మృతి



చేగుంట: మెదక్ జిల్లా నార్సింగి మండలం వల్లూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీకుమారుడు దుర్మరణం చెందారు. నార్సింగి మండలం నర్సంపల్లికి చెందిన తౌర్య నాయక్ (50) తన చిన్న కుమారుడు అంకిత్ (10)తో కలిసి కారులో చేగుంటకు బయలు దేరారు. వల్లూరు అటవి ప్రాంతంలో జాతీయ రహదారిపై టైరు పేలడంతో.. కారు డివైడర్‌ను దాటి రాంగ్‌రూట్‌లోకి దూసుకెళ్లింది. అదే సమయంలో హైదరాబాద్ నుంచి వస్తున్న కంటైనర్.. కారును ఢీ కొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు తౌర్య నాయక్ గతంలో నార్సింగి మండల భారాస అధ్యక్షుడిగా పని చేశారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను రామాయంపేట ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




ముంబయి: మహారాష్ట్ర రాజధాని ముంబయిని భారీ వర్షాలు ముంచెత్తాయి. శుక్రవారం సాయంత్రం నుంచి కురిసిన భారీ వర్షానికి నగరం, శివారులోని అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొన్ని చోట్ల రహదారులు నదులను తలపించాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటు వర్షాల కారణంగా ముంబయిలో 100కి పైగా లోకల్ రైళ్లు రద్దయ్యాయి. అటు ముంబయికి వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. గడిచిన 24 గంటల్లో అత్యధికంగా శాంతాక్రూజ్ ప్రాంతంలో 203.7 మి.మీల వర్షపాతం నమోదైంది. బాంద్రాలో 160.5 మి.మీలు, విద్యావిహార్‌లో 186 మి.మీల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అంధేరీ, కుర్లా, ఘాట్కోపర్, చెంబూర్ తదితర ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. అటు పుణె, కొంకణ్, మధ్య మహారాష్ట్రల్లోనూ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న 24 గంటల్లో ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు కురిసే అవకాశముందని అధికారులు అంచనా వేశారు. యవత్మాల్ పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాలకు అనేక ప్రాంతాల్లో ఇళ్లల్లోకి వరద నీరు చేరి ప్రజలు అవస్థలు పడుతున్నారు. రహదారులపైకి మోకాల్లోతు నీరు చేరింది.

**రాయ్‌గఢ్‌లో 22కు చేరిన మృతులు..** మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లా కొండ ప్రాంతమైన ఇర్షల్‌వాడీలో బుధవారం రాత్రి కొండచరియలు విరిగిపడిన ఘటనలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 22కు పెరిగింది. గ్రామంలో మొత్తం 48 ఇళ్లు ఉండగా.. కనీసం 17 ఇళ్లు కొండచరియల కారణంగా పూర్తిగా లేదా పాక్షికంగా ధ్వంసమయ్యాయి. గ్రామంలో 229 మంది జనాభా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో 22 మంది మృతిచెందగా మరో 10 గాయపడ్డారు. ఇంకో 111 మందిని సహాయక సిబ్బంది కాపాడారు. ఇంకా 86 మంది ఆచూకీ తెలియరాలేదు. అయితే, ఘటన సమయంలో వీరిలో కొంతమంది గ్రామంలో లేరని తెలుస్తోంది. దీంతో కొండచరియల కింద ఇంకా ఎంతమంది ఉన్నారన్న దానిపై సరైన స్పష్టత లేదు. ప్రస్తుతం ఘటనాస్థలంలో శిథిలాలను తొలగిస్తున్నారు. శిథిలాల కింద ఇంకా ఎవరైనా చిక్కుకుని ఉంటే.. వారు బతికే అవకాశాలు తక్కువే అని అధికారులు భావిస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

**ఉత్తరాదిన కొనసాగుతున్న వర్ష బీభత్సం..** అటు ఉత్తర భారత్‌లోని పలు రాష్ట్రాల్లో వర్షాలు కొనసాగుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశిలో కొండచరియలు విరిగిపడి యమునోత్రి, బద్రీనాథ్ హైవేలపై రాకపోకలు నిలిచిపోయాయి. హిమాచల్ ప్రదేశ్‌లోనూ వర్ష బీభత్సం కొనసాగుతోంది. కిన్నౌర్ జిల్లాలో కొండచరియలు విరిగి పడి ఐదో నంబరు జాతీయ రహదారిని మూసివేశారు.

## నాలాల వద్ద అక్రమ నిర్మాణాలపై త్వరలో నిర్ణయం: మంత్రి తలసాని



హైదరాబాద్: భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్‌లో వారం పాటు అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. హుస్సేన్‌సాగర్ పరిసర ప్రాంతాలను మంత్రి ఇవాళ పరిశీలించారు. హుస్సేన్ సాగర్ నుంచి 2 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. నాలాల వద్ద అక్రమ నిర్మాణాలతో ఇబ్బందులున్నాయని.. వాటిపై త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. అవసరమైతే నష్టపరిహారం కూడా ఇస్తామని తెలిపారు. నగరంలో నాలాలు అభివృద్ధి చేయడం వల్ల పలు ఇబ్బందులు తప్పాయన్నారు.




## మణిపుర్‌లో హింస రేపుతున్న జాతుల వైరం

రెండు నెలలుగా జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపుర్ సమస్య... అమానవీయంగా మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనతో మరోమారు భగ్గుమంది. దీంతో పాటు కుకీ, మైతేయ్ తెగల మధ్య వైరం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. ఎవరీ కుకీలు, మైతేయ్‌లు? ఎందుకు వీరి మధ్య ఇంత విద్వేషం? దేశ ఈశాన్య భాగంలో ఉన్న మణిపుర్‌ను భారతీయ స్విట్జర్లాండ్‌గా పిలుస్తుంటారు. ఆహ్లాదకరమైన ప్రదేశాలతో కూడిన ఈ అందాల రాష్ట్రం కొద్దినెలలుగా అంతర్యుద్ధంలాంటి పరిస్థితులతో అతలాకుతలమవుతోంది. రాష్ట్రాన్ని ఈ పరిస్థితిలోకి నెట్టింది కుకీ, మైతేయ్‌ల ఘర్షణ. ఇంత హింస చెలరేగటానికి ప్రధాన కారణం మైతేయ్ తెగను ఎస్టీలుగా గుర్తించాలన్న డిమాండ్. దీన్ని ఇతర ఆదివాసీ తెగలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మైతేయ్‌లను ఎస్టీల్లో చేర్చటాన్ని వ్యతిరేకిస్తూ మే 3న మణిపుర్ అఖిల ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏటీఎస్‌యూఎం) చురచంద్‌పుర్‌లో భారీ ఆందోళనకు పిలుపునివ్వటంతో ఈ గొడవ రగులుకుంది. ఇంతకూ ఈ మైతేయ్‌లు ఎవరు? వారు ఎస్టీ హోదా ఎందుకు కోరుకుంటున్నారు? దాన్ని ఇతర ఆదివాసీ తెగలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయి?

**జనాభాలో వీరు... భూమిలో వారు :** మణిపుర్‌లో అతిపెద్ద వర్గం మైతేయ్‌లు. రాజధాని ఇంఫాల్‌లోనూ వారిదే ప్రాబల్యం. వీరినే మణిపురీలుగా కూడా పిలుస్తుంటారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో వీరు 65 శాతం దాకా ఉంటారు.

కానీ రాష్ట్రంలోని భూమిలో 10శాతం మాత్రమే వీరి చేతుల్లో ఉంది. వీరు కాకుండా నాగాలు, కుకీలు రాష్ట్రంలో బలమైన ఆదివాసీ తెగలు. 90శాతం మణిపుర్ భూమి వీరి చేతుల్లోనే ఉంది. మైతేయ్‌ల్లో చాలామటుకు హిందువులు. నాగాలు, కుకీ–జోమీలు క్రిస్టియన్లు. జనాభాలో మెజార్టీ వర్గీయులవటమే కాకుండా... మణిపుర్ అసెంబ్లీలో కూడా మైతేయ్ వర్గానికే పెద్దపీట. ఎందుకంటే 60 సీట్లున్న మణిపుర్ శాసనసభలో 40 సీట్లు వీరు అధికంగా ఉన్న ఇంఫాల్ లోయ ప్రాంతంలోనే ఉన్నాయి.

**హైకోర్టు తీర్పుతో రాజుకుంది...** ప్రస్తుతం రాష్ట్రంలోని నాగా, కుకీ–జోమీ ఆదివాసీల్లోని 34 తెగలను ఎస్టీలుగా ప్రభుత్వం గుర్తించింది. మైతేయ్‌లు ఇందులో లేరు. కానీ బయటి నుంచి శరణార్థులు, ఇతర రూపాల్లో రాష్ట్రంలోకి భారీగా వస్తున్న వలసల నుంచి రక్షణకుగాను తమకు కూడా ఎస్టీ హోదా కల్పించాలని చాలాకాలంగా వీరు డిమాండ్ చేస్తూ వస్తున్నారు. దేశంలోని ఎవ్వరైనా వచ్చి తాముంటున్న ఇంఫాల్ లోయ ప్రాంతంలో భూమి కొనొచ్చుగాని... తమకు మాత్రం పర్వత ప్రాంతాల్లో భూమి కొనుక్కోవటానికి వీలులేకుండా పోయిందన్నది మైతేయ్‌ల సంఘం వాదన. ఇలా చేయటం వల్ల కొన్ని సంవత్సరాల్లో తమ భూమిలోనే తాము మైనార్టీలుగా మారతామన్నది ఆందోళన. పైగా 1949లో భారత్‌లో కలవటానికి ముందు మైతేయ్‌లను ఆదివాసీ తెగగానే గుర్తించారని వారు గుర్తు చేస్తున్నారు. ఆ హోదాను పునరుద్ధరించాలంటూ మైతేయ్ సంఘం మణిపుర్ హైకోర్టులో కేసు వేసింది. కేవలం రిజర్వేషన్ల కోసం కాకుండా... సంస్కృతిని, భాషను, భూమిని, తమ సంప్రదాయాలను కాపాడుకోవటం కోసం ఆదివాసీలుగా గుర్తింపును కోరుతున్నామని మైతేయ్ సంఘం వాదించింది. మణిపుర్ హైకోర్టు ఈ వాదనలతో ఏకీభవించింది. మైతేయ్‌ల డిమాండ్‌ను సానుకూలంగా పరిశీలించి నాలుగు వారాల్లో ఎస్టీ హోదా ఇచ్చి, కేంద్ర ప్రభుత్వానికి ఆ సిఫార్సు పంపించాలని గత ఏప్రిల్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. దీన్ని ఇతర ఆదివాసీలు ముఖ్యంగా కుకీలు, నాగాలు తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్రంలో మెజార్టీ వర్గంగా ఇప్పటికే మైతేయ్‌లదే రాజకీయంగా పైచేయిగా ఉందని వారు గుర్తుచేస్తున్నారు. పైగా రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో మణిపుర్ భాషను కూడా చేర్చారని, హిందువుల్లోని ఎస్సీ, ఓబీసీ హోదాలకున్న ప్రయోజనాలను మైతేయ్‌లు ఇప్పటికే అనుభవిస్తున్నారని, కాబట్టి వారికి ఎస్టీ హోదా ఇవ్వటం సరికాదని తమ నిరసన తెలుపుతున్నారు. హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ... ఆదివాసీ విద్యార్థి సంఘం ఆందోళనకు పిలుపు ఇవ్వటం... అది హింసాత్మకంగా మారటంతో... ఆందోళన మంటలు రాష్ట్రంలో రాజుకున్నాయి. రెండు వర్గాల మధ్య ఘర్షణల్లో 150 మంది దాకా మరణించారు. 60వేల మంది నిరాశ్రయులయ్యారు. అనేక చర్చిలు, దేవాలయాలు బూడిదయ్యాయి. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వచ్చి ఇరువర్గాలతో చర్చలు జరిపాక పరిస్థితి కాస్త సద్దుమణిగినట్లు కన్పించినా... మళ్లీ నిప్పురాజుకుంది. తాజాగా మహిళలపై లైంగిక దాడులతో కొత్త మలుపు తిరుగుతోంది.

## హిమాన్షు కొత్త సాంగ్ కోసం ఆత్రంగా ఎదురు చూస్తున్నాను : కేటీఆర్



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తనయుడు కల్వకుంట్ల హిమాన్షు మరో కొత్త సాంగ్‌తో అలరించబోతున్నారు. ఈ విషయాన్ని హిమాన్షు ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. నా కొత్త పాటను జులై 24వ తేదీన విడుదల చేస్తున్నాను. ఈ విషయాన్ని ప్రకటించడం నాకు చాలా సంతోషంగా ఉందని హిమాన్షు పేర్కొన్నారు. ఈ సాంగ్‌ను చూసి మీరందరూ ఆనందిస్తారని ఆశిస్తున్నాని పేర్కొన్నారు. ఈ ట్వీట్‌ను కేటీఆర్ రీట్వీట్ చేశారు. హిమాన్షు సాంగ్ కోసం ఆత్రంగా ఎదురుచూస్తున్నానని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అమెరికాకు చెందిన గాయకుడు, గేయ రచయిత జాకబ్ లాసన్ పాడిన 'గోల్డెన్ అవర్' సాంగ్‌ను కల్వకుంట్ల హిమాన్షు రావు గతంలో అద్భుతంగా ఆలపించిన సంగతి తెలిసిందే. ఈ ఇంగ్లీష్ సాంగ్ ఆలాపనలో హిమాన్షు ఆంగ్ల యాసను ఉచ్ఛరించిన తీరు అమోఘం అని నెటిజన్లు కొనియాడిన సంగతి తెలిసిందే. అచ్చం జాకబ్ లాసన్‌ను తలపించేలా అతను ఈ కవర్ సాంగ్ పాడాడని ప్రశంసించారు. 24న విడుదల కాబోయే సాంగ్ కూడా ఆ మాదిరిగానే ప్రశంసలు అందుకోవాలని నెటిజన్లు ఆశిస్తున్నారు.

Printed, Published and owned by VISHWANATH V, Printed at Ratan Graphics D.No. 2-3-703/7, Ameerpet, Hyderabad - 500013 Telangana State and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State. Editor : V. VISHWANATH, M.A. Journalism
Rni Title Code No. TELTEL02115, Phone No. 8977598262, Email Id : garudavartha@gmail.com